నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# నిజామాబాద్

శుక్రవారం 24 నవంబర్ 2023 FRIDAY, NOVEMBER 24, 2023 | NIZAMABAD | పేజీలు PAGES : 12




తొలిసారి ఓటుహక్కు పొందిన విద్యార్థినులతో ఎమ్మెల్సీ కవిత సెల్ఫీ

## ఓటు వేయకపోతే ప్రశ్నించే హక్కు ఉండదు

- ప్రజాస్వామ్య ప్రక్రియలో యువత క్రియాశీలక భాగస్వామ్యం కావాలి
- ఓటు వేయకపోతే పనికిరాని వారు రాజకీయాల్లోకి వస్తారు
- సానుకూల దృక్పథంతో బీఆర్ఎస్ రాజకీయాలు
- అందుకే కారు గుర్తుకు ఓటు వేయాలి

12



వ్యవసాయాన్ని భ్రష్టు పట్టించేలా వ్యాఖ్యలు

# కాంగ్రెస్‌ను నమ్మితే చిప్ప చేతికే..

లోపలి పేజీల్లో

## తెలంగాణ ఊరికే రాలే..

- కుటుంబాలను వదిలి రోడ్లపైకి వచ్చాం..
- తెలంగాణ ఉద్యమ కారుడు సూదం రవిచందర్

నమస్తే ఇంటర్వ్యూ INTERVIEW



వివరాలు 12లో

- 24 గంటల కరెంట్ వేస్ట్ అన్న హస్తం నేతలు
- మూడు గంటలు చాలంటున్న కాంగ్రెస్
- కరెంట్ కోతలు తప్పవని బహిరంగంగానే చెబుతున్న వైనం
- 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని ఉచిత సలహా
- ధరణి ఎత్తేసి దళారుల రాజ్యం తెస్తామంటూ ప్రకటనలు
- హస్తం నేతలపై మండిపడుతున్న రైతాంగం
- ఓటుతో బుద్ధి చెబుతామంటున్న అన్నదాతలు

**యాభై ఏండ్ల కాంగ్రెస్** పాలనలో రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. అందరికీ అన్నం పెట్టే రైతును హస్తం పార్టీ ఆగం జేసింది. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించిన ఘనత, చేతికొచ్చిన పంటలను ఎండబెట్టిన చరిత్ర హస్తం పార్టీదే. అరకొర విద్యుత్.. అది కూడా తెల్లందాకా ఇచ్చి, వేలాది రైతుల బతుకులను తెల్లారిపోయేలా చేసిన పాపం కాంగ్రెస్‌దే. తెలంగాణలో కటిక చీకట్లను నింపి రైతులను వలసల బాట పట్టించింది. కానీ, పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో కేసీఆర్ అధికారం చేపట్టాక వ్యవసాయం మళ్లీ చిగురించింది. కాంగ్రెస్ హయాంలో పడావుగా మారిన లక్షలాది ఎకరాల భూమి కేసీఆర్ పాలనతో మళ్లీ పచ్చబడింది. దండిగా నీళ్లు, నిరంతర విద్యుత్ కారణంగా తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా మారింది. అయితే, రైతులు దర్జాగా బతుకుతుండడం సహించలేని కాంగ్రెస్ పార్టీ.. మళ్లీ కుట్రలకు తెర లేపింది. 24 గంటల కరెంట్ వృథా అని, మూడు గంటలు చాలని, ఉన్న మోటర్లు ఊడబీకి, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని అన్నదాతలను ఆగం చేస్తున్నది. రైతు భూములకు రక్షణ కల్పిస్తున్న ధరణిని ఎత్తేస్తామని చెబుతున్నది. తాము దర్జాగా బతుకుతుండడాన్ని కాంగ్రెస్ నేతలు ఓర్చుకోలేక పోతున్నారని, ఓటుతో బుద్ధి చెబుతామని రైతులు స్పష్టం చేస్తున్నారు.



జనం లేక వెలవెలబోయిన బీజేపీ సభ

## ఖాళీ కుర్చీలు.. కానరాని ప్రజలు

- బీజేపీ సభ.. అట్టర్ ఫ్లాప్
- అరకొరగా వచ్చిన జనం
- పట్టించుకోని ఇందూరువాసులు

-వివరాలు 12 లో..